గోలకొండ పత్రిక

103529

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆశ్వయుజ శు॥ ౫ శనివారము (౧ అక్టోబరు ౧౯౨౭) { సంచిక ౪౧

మనవిద్యా సమస్యలు

(ఒక విద్యాభిమాని)

గత వ్యాసమున (౫) విద్యా సమస్యలనుగూర్చి వ్రాసియుంటిమి. మరికొన్ని సమస్యలీ వ్యాసమునందు చూపెదము.

(౬.) మతవిద్య, నీతివిద్య

ప్రతి బాలునకు మత విద్య గరపుట అవసరమని తలచి ప్రభుత్వమువారు అట్టి ఏర్పాటులు చేయుచున్నారు. ఇది చాల ముఖ్యమైన సంగతియే. మత విద్యవలన బాలురకు తమ పెద్దలవలన నిర్మింపబడిన మత సంప్రదాయములు తెలియుటయు, కర్మకాండ సంబంధమైన వివరములు అవగాహనయగుటయు సంభవించుట చిన్న తరగతులలోనే కాక కాలేజిలోకూడ అనగా ఎఫ్. ఏ బి ఏ తరగతులలో గూడ మత విద్య నిర్బంధముగా నుండవలయునని ప్రభుత్వమువారు శాసించినారు. కాని అసలు మాత్రము కొంతభిన్నముగా నున్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క క్యాలెండరును బట్టియేమి, ఆచరణమును బట్టియేమి చూచినచో, మత విద్య మహమ్మదీయులలో సున్నీ శాఖబాలురకే నేర్పు ఏర్పాటులు జరిగినవి. ఇతరులకు (అనగా మహమ్మదీయులలోని షియా శాఖవారికిని హిందువులు మున్నగు వారికిని) మతవిద్య లేనే లేదు. ఇటీవల వీరికి మతవిద్యకు బదులుగా నీతిశాస్త్రము నేర్పుచున్నారు. కాని నీతి శాస్త్రముకేసు, మత విద్య లేను, అన్ని మతముల బాలురకు మత విద్యయైన నేర్పవలయును, లేదా అందరకు నీతి శాస్త్రమైన నేర్పవలెను. అందరకు ఆయా మతవిద్య నేర్పుటయే ఉత్తమ పద్ధతి. ఈ విషయమున మనము ప్రభుత్వమును [illegible]

[illegible] గల విద్యావిధానము ఈ విషయమునందును ఏర్పరచునట్లు ప్రార్థించవలదా?

(౭) సైనిక విద్య

బ్రిటిషు హిందూ దేశములోని విశ్వవిద్యాలయ సంబంధములగు కాలేజీలందు విద్యార్థులకు సైనికవిద్య గరపి వారిని [illegible] గూడ చేసి అవసరసమయమున దేశ సేవకులుగా నుండునట్లు చేయు యత్నములు జరుగుచున్నవి. మన దేశమందు బాలుర శారీరక స్థితి బాగుగ లేదు. ఉత్సాహము తక్కువ కనుక సైనిక విద్య ప్రవేశ పెట్టుట అవసరము కాదా? అందరును ఈ విషయము నాలోచించుచుండ మనము మాత్రము ఊరక యుండుట పాడియగునా? మనమును [illegible]యులగు మన ప్రభుత్వము వారిని ప్రార్థించి ఇట్టి ఉత్తమ సంస్కారమును మన యువకులకు లభించునట్లు చేయవలయును గదా!

(౮) స్త్రీలకు మాతృ భాషలో మిడిలు పరీక్ష

కొన్ని వత్సరముల క్రింద మిడిలు పరీక్ష తెలుగు, మహారాష్ట్రము, కన్నడము మున్నగు భాషలు మొదటి భాషలుగా నుండి (అనగా అన్ని విషయములు ఆయా భాషలలో నేర్పబడి) ఇతర భాష యేదైనను రెండవ భాషగా నుంచుచుండెను. ఈ పద్ధతి తొలగింపబడినది. దీనివలన ముఖ్యముగా బాలికా పాఠశాలలకు పై భాషలలో మంచి ఉపాధ్యాయినులు దొరకుటకు వీలు లేదు. ప్రైమరి తరగతులలో పాఠము చెప్పుటకు ఉపాధ్యాయిని మిడిలు పరీక్షలో నైనను కడతేరి యుండుట వాంఛనీయము కదా; ఇంగ్లీషులో గాని, ఉర్దూలో గాని మిడిలు పరీక్ష ప్యాసుఅయిన స్త్రీ తెలుగు మున్నగు భాషలు బాగుగ నేర్పగలదా? కావున కనుక బాలికా పాఠశాలలలో ఉపాధ్యాయినులు దొరకునట్లు చేయుటకైనను పై మాతృభాషలు ప్రథమ భాషలుగా నుండు విధమున ఈ పరీక్షను పునరుద్ధరించుట అవసరము కాదా?

(౯) పఠనీయ గ్రంథముల విషయములో జాగ్రత

ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ఒక మంచి ఏర్పాటు కలరు. వివిధ భాషల పఠనీయ గ్రంథములేర్పరచు ఉప సంఘములలో నొక్కొక సభాసదుని ప్రత్యేకముగ నేర్పరచి, ఆ భాషలో మత దూషణము గల గ్రంథములు పఠనీయములుగా నుండకుండునట్లు చూచు భారము ఆ సభాసదునిపైన నుంచియున్నారు. మతకలహములు విశేషముగా గల కాలమునందు ఈ యేర్పాటు దివ్యమైనది. అయినను, ఈ ఏర్పాటు సంస్కృతము, తెలుగు, మహారాష్ట్రము కన్నడముల విషయమునకే ఉన్నది. తక్కిన భాషలగు అరబ్బీ, ఫారసీ, ఉర్దూ మున్నగు భాషా సంఘములలో నిట్టి నియమము కానవచ్చుటలేదు. కనుక ఈయేర్పాటు అన్ని భాషల విషయమునను చేయుట చాల అవసరము. మత వైమనస్యము చాల అపాయకరమైనదని చెప్ప నక్కరలేదు. కనుక సంస్కృతాది హిందూ భాషల ఉపసంఘములలో ఒక్కొక మహమ్మదీయ విద్యార్థిని సభాసదునిగా నేర్పరచినట్లే, అరబీ మున్నగు భాషల ఉప సంఘములలో నొక హిందూ విద్యార్థిని నేర్పరచుట సమంజసముగ న్యాయముగ నగును కాదా?

(౧౦) ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక వాఙ్మయాభివృద్ధి

మహా ఘనత వహించిన మన ప్రభువుగారి పాలనమున నున్న ఈ దేశములో రాజభాషయగు ఉర్దూ కాక, మూడు దేశభాషలు కలవు. వీనియందు వాఙ్మయాభివృద్ధిని ప్రజలు అభిలషించుచున్నారు. అయితే ఉర్దూకు గల అనుకూలములు పై భాషలకు కలిగించ వీలులేక పోయినను, ఈ భాషలయందును ఉత్తమ వాఙ్మయము వెలయునట్టి ఏర్పాటులు ప్రభుత్వము వారు చేయుట ఉత్తమము. ఉస్మానియా ట్రాన్స్లేష

జరో (ధాతుత్రయాత్మ్యమైన లక్షణ స్వభావమును మన్న
ది. దీనికాధారా చేత భావవాఙ్మయము వ్యాప్తికి కొంత
ద్రవ్యము ప్రభుత్వము వారు వ్యయము చేసి, ఆయా
భాషాభివృద్ధికి మార్గములు నారయుట ఆవశ్యకరము
కదా!

శ్రీకృష్ణుడు క్షత్రియుడా! వైశ్యుడా!

బి. నరసింహులుగారు

సత్యాన్వేష మహాశయులారా!

గోలకొండ పత్రిక రెండవ సంపుటము ముప్పది ఏడవ సంచికలో శ్రీయుత పోలంవీరయ్య యాదవ గారు పైశీర్షికతో వ్రాసిన వ్యాసమును ప్రాజ్ఞులు గ్రహించి యుందురు. వీరు వ్రాసిన విషయములన్ని సత్యములే కాని ఒకవిషయము మాత్రమసత్యముగ గనుపడు చున్నది. అది ఏదనా!

ద్వాపరయుగ చతుర్థ పాదమునందే చతుర్వర్ణములు సృజింప బడెననుట సత్యభ్రమమని స్మృత్యాదులందే యీ చతుర్వర్ణ వ్యవస్థలున్నట్లు భగవద్గీత తెలుపుచున్నదని వ్రాసియున్నారు.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం
గుణకర్మవిభాగశః

నాచే నాలుగు వర్ణములు గుణకర్మల ననుసరించి నిర్ణయింప బడెనని పరమార్థమునకు జేతృకర్తను కానని రాజర్షి శ్రీకృష్ణచంద్రుడు భగవద్గీతలో స్పష్టముగ తెలిపి యుండగ స్మృత్యాదినుండే చతుర్వర్ణ వ్యవస్థయున్నదనుటకు నీ ఆధారమును బట్టి యున్నదో తేలుపుడు. టకేను నిష్కారణముగ గీతలో యష్టాదశ పురాణాదులలో లిఖింపబడి యున్నదని వ్రాయుటకు సత్యాన్వేష మహాశయు లూహింపక పోవ అట్టియూహా సిద్ధాన్తమగునా! ఇనట్టితే వచనములతో వ్రాయక కేవలము శ్లోకాధారము సైకాని వ్రాయుట సమంజసము గాక పోవుచుండెన! అంత మాత్రమునకే స్మృత్యాదినుండియే యనిగ్రహించెదరా?

శ్లో॥ ఏక ఏవపురా వేదః ప్రణవః సర్వవాఙ్మయః
దేవో నారాయణో నాన్యః ఏకోఽగ్నిర్వర్ణ ఏవచ॥

ప్రాచీన కాలమున ఒకే వేద ధర్మముండెను. ఓంకారమగు ఒకే ప్రణవమంత్రము జపించు చుండిరి సర్వవ్యాపకుడగు ఒకే శ్రీమన్నారాయణుని ఉపాసించు చుండిరి ఒకే అగ్నిలో హోమము చేయుచుండిరి ఒకటే వర్ణముండెనని శ్రీమద్భాగవతము బోధించుచున్నది. ప్రాచీన కాలములో చతుర్వర్ణములు లేవని ప్రాయముతో విష్ణుపురాణము [illegible] కొంతవరకు విచారము గలుగజేయు చున్నది. మరియు.

శ్లో॥ ఏకవర్ణమిదం పూర్వం విశ్వమాసీద్యుధిష్ఠిర
కర్మక్రియావిభేదేన చాతుర్వర్ణ్యం ప్రతిష్ఠితమ్
శూద్రోపి శీలసంపన్నో గుణవాన్ బ్రాహ్మణో భవేత్
బ్రాహ్మణోపి క్రియాహీనః శూద్రాత్ ప్రత్యవరో భవేత్

ఓ ధర్మరాజా పూర్వ మొకే వర్ణముండెను. తదనంతరము నాలుగు వర్ణములు నిర్ణయించిరి. గుణకర్మ సదాచార సుశీలుడగు శూద్రుండు బ్రాహ్మణుండనియు, క్రియాహీనుండగు బ్రాహ్మణుడు శూద్రుని కన్న హీనుడని మహాభారత మందు చెప్పబడి యున్నది. ఇత్యాది సిద్ధాంతములుండ నుండఁజేటికి మాడే కాశ్రీనట్లు వ్రాయుట పాడియగునా? పై సిద్ధాన్తములవలన పూర్వమునుండియు చతుర్వర్ణములు లేవనియు మధ్య నిర్ణయింప బడినవని యదార్థముగ విశ్వసించ వలయునని ప్రార్థన

సారస్వత మందిరము

ప్రార్థన

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు.

గీ॥ సూర్యభగవానుఁడా! నీదు శోధనమున
కిరణసహస్రంబు గ్రాంతంబుఁ జొలఁగఁ జేసి
నాకుమారు నస్వస్థత నూకివేసి
స్వస్థవృత్తంబుఁ గూర్పు మంజలినొనర్తు.

గీ॥ చంద్రుఁడా! తావకమయూఖ జాలకమున
సుధను జొప్పించి నా ప్రియసుతుని మేన
మాన్పి పీడించు నీ విషమజ్వరంబు
స్వస్థవృత్తంబుఁ గూర్పు మంజలినొనర్తు.

గీ॥ ఓయి ధన్వంతరీ! ఆశ్వినేయులార!
కామధేనువుపాలనో! కల్పవృక్ష
ఫలరసాయనమో! స్వర్గవస్తులయిన
యోషధంబులో! కైకొని యరుగుదెంచి
నాకుమారు నస్వస్థతఁ గాకు సేసి
స్వస్థవృత్తంబుఁ గూర్పఁ డంజలినొనర్తు.

పశుబలులు

వేంకట రాజన్న అవధాని గారు

ఉ॥ నీ వొకవేళ లోకజననీ పశువర్గ వహించితేని, ని
ట్లీవృషజాది జంతువుల నిమ్ముగ తావకభక్తకోటిలో,
నీవిధి తప్పఁ జోఁ బలొసగించుట కాడిదె? న్యాయమే! ధరన్
గావుననిప్పుడైన దరుణా బలులెల్లను మాపఁజేయుమా,

ఆ॥వె॥ ఇట్టి బలుల నిచ్చి యిహమందున పకీర్తి
నీకు పెనుకిడఁగ నిల్చియుండి
తావకీయ దుష్టభావంబుఁ జెప్పదే
అవని జనులకడ దయార్ద్రహృదయ.

ఆ॥వె॥ నేతిబీరకాయ భాతి మహాలక్ష్మి
సదయహృదయ యనుచు జనులు జెప్ప
నేతిబీరకాయ నేతిబయల్పడు
గాని లాభమేమి గలదు భువిని,

తే॥గీ॥ తల్లికిద్దఱు బిడ్డలు ధరణిమీఁద
సౌఖ్యమునకును రోగంబు దుఃఖమునకు
జనన మొందిన నేఁటినుతుని గళమున
గోయఁగా నెంచి, వారిపై కోపపడక
నిత్య సౌఖ్యంబులిచ్చుచు నిలుచునా యిఁక
ఎంత కఠినాత్మురాలవై నేదట్టినన?

నన్నపార్యుఁడు

ఆదిపూడి ప్రభాకరరాయ కవిగారు

సీ॥ రాజరాజనరేంద్ర రాజశేఖరుఁడని ధ
న్యాత్ముఁ జేసిన చల్లనైనచూపు,
ఘనముసిద్ధి నృపాలమణిఁ గృతార్థునిఁ జేసి
యలరించినట్టి మేలైనచూపు,
శ్రీకృష్ణరాయ భూమీకాంతుఁ గవి యశ
స్సాంద్రుఁ జేసిన సరసంపుఁజూపు,
మరియు ననేక భూపాధీశులను ధర్మ
మహితులఁ జేసిన మంచిచూపు,

గీ॥ సార్వభౌములపై భావసామ్యమైన
భాగ్యనగరంబుపైనని ప్రజలపైన
నింపుదీపింపఁగాఁ బ్రసరింపుతల్లి
సాధుసురవల్లి ఆంధ్రభాషా మతల్లి.

సీ॥ ఓయినాగరిక భాషకు వృద్ధిఁ గల్పించి
దేవభాషకువన్నె దెచ్చె నెవఁడు
రాజరాజనరేంద్రు రమ్యయశోవల్లి
కనువైన ప్రాకుపట్టయ్యె నెవఁడు
భారతంబు తెనుంగు బాసఁ బొందగఁ గూర్చి
జగిమ పకారంబు సలిపె నెవఁడు
ఆంధ్రవాగనుశాసనాఖ్యఁ జేవ్రాసి గా
సభ్యముభాషల బెనుపొందె నెవఁడు.

గీ॥ అట్టి నన్నయ్య భట్టారకుఁ దలఁచి
పట్టి సుదినంబు నేడు మహాత్ముఁడగా
ఆ మహాకవి సంస్మరణార్థమిప్పు
డందఱును సమావేశమైతిమి యిట.

సీ॥ మన దేశముద్ధరింపఁగ సంభవించిన
కృష్ణరాయాది భూమీశ వరుల
మన ధర్మముద్ధరింపఁగ సంభవించిన
శంకరాచార్యాది సద్గురువుల
మన ప్రజనుద్ధరింపఁగ సంభవించిన
శాలివాహనముఖ్య శకపురుషుల
మన భాషలుద్ధరింపఁగ సంభవించిన
కాళిదాసాదిక కవివరులను.

గీ॥ ఉచితగతి సంస్మరించుటయు నదీయ
జన్మదినమహోత్సవంబు లుత్సాహయుక్తి
జరుపుటయు దేశమునకును సంఘమునకు
సత్యముగఁ జూడఁ బురుషార్థసాధకములు.

మౌల్వీ లియాకత్ హుసేను గారి సదుపదేశము

(పైన పేర్కొనిన దేశభక్త మౌల్వీ లియాకత్ హుసేన్ గారొక కరపత్రమును ప్రకటనార్థమై ,,శ్రద్ధానంద్'' సంపాదకులుగారి యొద్దకు బంపెను అది దేశభక్తి పరీతమును, హిందూ మహమ్మదీయైక్యతకు దోహదమునదిగా నున్నది)

,,గోవధ, మసీదుల ముందట వాయిద్యములు ప్రయోగించుట, మఱియు శుద్ధి సంఘటనము మొదలగు సంగతులవల్ల హిందూ దేశములోని హిందూ మహమ్మదీయులలో కలహములు జరుగుచున్నవి ఆ ప్రతి దానికిని సమన్వయోపాయమును జెప్పుటకు ప్రయత్నింతును. బక్రీదు పండుగలలో గోవధ జరుపుట వలన హిందూ మహమ్మదీయులలో కలహము కలిగి యుభయపక్షములవారును మరణించుచున్నారు. మాననీయుడగు మహమ్మదు పైగంబరు గారి జీవితములోని యొక భాగమును జ్ఞాపకము దెచ్చి ,,హదీసు'' లో మసీదు ముందట వాయిద్యములు వేగింప గూడదని యున్నదియు లేనిదియు, ,,కురాన్'' ను ప్రమాణము గోవధ జేయుట ఆవశ్యకమా యనునదియు, విచారింప వలెనని మా మహమ్మదీయ సోదరులను ప్రార్థించుచున్నాను. మహమ్మదు పైగంబరు ,,హోదెబియా'' యను స్థలమునకు వచ్చిన తమ వారితో మహమ్మదీయులతో ,,హజ్'' కు ప్రయత్నము కల్పించి అప్పుడు పైగంబరు గారు వారితో సఖ్యము జేసికొని, వారి మనోభావముల నుల్లంఘింపక ,,హజ్'' నుండి వెనుకకు మరలిరి ఎచ్చట శాంతిభంగ చిహ్నము లగుపడునో యచ్చట గోవధ మానవలెను, గోహత్య విషయమున వాదము లేకుండ నగును ఇట్టి స్థలములలో మహమ్మదీయులు [illegible] పశువులనైనను బలియియ వచ్చును.

అరేబియా దేశములో పూర్వకాలమున నొంటెలు బలియీయబడుచుండెను కనుకనే వానిసంఖ్య తగ్గపోయెను అరేబియాలో నొంటెలే వాహనములైనందున వాని యుత్పత్తి తగ్గ గూడదని యెంచి, హజరతు మహమ్మదు ఒంటెలవధ నాపెను. ఆర్థిక దృష్టితో జూచిన నరేబియా దేశములోని యొంటెలకన్న హిందూ దేశములోని యావులకు బాలమహాత్యము గలదు ఆవుల సంఖ్య క్షీణించుటవలన యెద్దు, పాలు పెరుగు యివిగూడ లభింపక పోవుటను జూచియైనను మహమ్మదీయులకు గోవధలు మానవలెనని నావిజ్ఞప్తి! భావ్యయుం హిందువుల కింద యావశ్యకములో మహమ్మదీయులకు గూడ వచ్చుటవరతే యావశ్యకములు మఱియు నవి యావులు లేనివిపంటజాలవు ఇట్టిదైనచో ప్రభుత్వము వారు స్వీయమునకై గోవధ సలుపుచుండ దానికెట్ల ప్రత్యూహము కల్పింపవలెను యను సంగ వచ్చును. ప్రభుత్వము వారే కైన దవ్వాసిర్పిన మనము గూడ దాని నొనర్ప వలెనా? ప్రభుత్వము వారి వలన నేబది సంవత్సరములలో గల్గుచున్నయు మహమ్మదీయు లైన సంవత్సరము ఆలోచించి గలుగుచుండు బక్రీదు మొదలు దినములలో చేసుకోట్ల మహమ్మదీయుల నుండే మున్నది. ఇక్కడ నుండి యైనను గోవధచేసిన యెడల బాల్గుల కై గోవులు వధింపబడును, ఇదియేమి చిన్న సంఖ్య గాదు

బక్రీదు పండుగకు ఢిల్లీకి వచ్చునప్పు డఫ్గాన్ స్థాన్ యొక్క అమీరు అచ్చటి నాగరికులతో ,,మీరు గోవధ జేయ దలంచినచో నేను నగరములో నికేరాను'' ని సెలవిచ్చి యుండెను హిందూ సోదరులలో నైక్యముతో నుండ వలయునని పైగంబరు గారు ,,హోదేబియా'' లో జూపించిన సహిష్ణుతాతత్వ మందఱు నాచరింప దగినది, బలులీయ దలచువారు తమతమ గృహములందు మేకలు గొఱ్ఱెలు, మొదలగు జంతువులను సాకి, వాని సాంవత్సరికోత్సవమునుండి యట్లొనర్చినచో, వారికి బలులకై బాజారుల కేగి వధ్య పశువులను గొను నావశ్యకత యుండదు

బాల్కన్ యుద్ధ సమయమున అలీగఢ్ నివాసియగు మౌలానా షిబ్లీగారు గోవధ నొనర్పక తత్క్రియ [illegible] బహు ధనమును యుద్ధనిధికి సమర్పించినచో ,,కుర్బాని'' పుణ్యము లభించునని సర్వమాన్యమగు సత్పాత్రమును ప్రచారమునం గుంచిరి ఆ కుంలన మీరు రిప్పుడు గూడ గోవధలకు బదులంను కొఱకు వ్యయించు డబ్బు నేదేని ముస్లిం నిధి కర్పింపుడని నా ప్రార్థన

మహమ్మదు పైగంబరు గారొకనాడు మసీదులో మతబోధ సంప్రదాయమునగా నొక పత్తనకు [illegible] ట్టుము, దగ వస్తువులను విక్రయించువా డట నుండి పోవుచుండెను శ్రోతృసముదాయము నుండి పండ్రెండుగురు తప్ప మిగిలినవా రందఱు నా వర్తకుని యొద్ద విక్రయ పదార్థములేమి యుండెనో జూచుటకు పోయిరి పైగంబరుగా రతి శాంతతతో నా పండ్రెండుగురికే ధర్మోపదేశ మొనరించెను అతడు మసీదు ముందటి వాయిద్యముల నాపలేదు ఆప ప్రయత్నము గూడ జేయలేదు మహమ్మదు పైగంబరు గారి, కురాన్ షరీఫు గారి, మసీదు ముందటి వాయిద్యముల నాటంక పఱుపలేదు అందువలన నీ వాయిద్యముల వలని వాద వివాదములను వారింప వలెనని మా మహమ్మదీయ సోదరుల యెడ నామనవి

క్రైస్తవ మహమ్మదీయ యితర మతస్థులను దమ మతములోనికి గొనెదరు మఱియు మహమ్మదీయుడు హిందూ మతమును స్వీకరించినచో మన యాటంక మేల యుండవలెను? మహమ్మదీయ యితర మతమును స్వీకరింప గూడదని వారు దలచినచో తమ మతస్థులకై తిక ధార్మికోపదేశముల నొనర్చియు, బీదలకును నసహాయులకును సహాయ మొనర్చియు, తమ సమాజమును బలిష్ఠము చేయ వలయును ఈ సంవత్సరమున మౌల్వీలు లక్నో మొదలగు స్థలములయందు సభల సమావేశ పఱచి, ఇబ్న్ సౌదుగారి పాలనమున ప్రాణ విత్తములు, సురక్షితములుగా నుండవు గనుక ,,హజ్'' కు బోగూడదని యేక గ్రీవముగా తీర్మానించి యుండిరి కొన్ని మసీదుల [illegible] తెలిసెను. ప్రభుత్వ [illegible] దేశ [illegible] ప్రాంతములు, [illegible] యుండ వాని [illegible] మౌల్వీ లేమి చేసిరి. ఈ విషయమై జగములో ప్రసిద్ధమైన [illegible] ప్రాంతములను రూపు మాపుటకు బయలు, పవిత్రమగు ,,హదీసు'' కు విరుద్ధము తప్పు బోధ లొనర్చుటను గూడ సాహసించిరి ఈ కుచేష్టా పరులు. విద్వజ్జ[illegible] నవుల సల్ల నూర్ల సంవత్సరముల నుండి వచ్చుచున్న హిందూ మహమ్మదీ యైక్యత [illegible]మై, వారొండొరుల మతాచారులను పూజ్య విభూతులను నిందింప మొదలిడిరి ఈ వారి తప్పుటోపులచే గలిగిన మతపిచ్చివలన, హిందూ దేశములోని రాష్ట్ర హితైషులకు చింత గలుగునట్లు సమాజముల వారి భావములును కలుషితము లయ్యెను కౌశిలో జరిగిన యైక్య సభలో పండిత మదనమోహన మాలవ్యా గారు హిందూ మహమ్మదీయులు తమ తమ మత సంస్థాపకులను నిందింప గూడదని నుడివిరి, కాని హిందూ మహమ్మదీయులలో నైక్యము గలిగిననే గాని యీ సహిష్ణుత శక్యముగాదు ప్రభుత్వమువారు దీని నాపి వేసినను, వేయకున్నను, హిందూ మహమ్మదీయులు స్నేహితులుగా మారని దీ సర్వ భయంకర సంగ్రామములు మానవు కురాన్ ,,శాసనమునకు కారణములగు పనులను జేయునడు'' యుచ్చైశ్రవమున శాసించుచున్నది పై విషయములను [illegible] తగిన పంథము నవలంబింప వలయునని నా మహమ్మదీయ సోదరుల దగ్గఱ తుదిసారి కోరిక

క్షాత్రికాలపు హింద్వార్యులు

రామాయణ భారతముల కాలమున మనవారు ఎట్టివేషములు వేసికొను చుండిరి? ఏమి భుజించుచుండిరి? వివాహము లెట్లు చేసికొనుచుండిరి? ఈ సంగతులన్నియు ఈ గ్రంథమున ప్రమాణములతో, మాడపాటి హనుమంతరావుగారి వలన మృదుమధురముగ వ్రాయబడియున్నవి వెల టపాఖర్చులు కాక పావలీ (౧౨) అణాలు

చేపూరు లక్ష్మారావు
,,ఆంధ్రకుటీరము" రెసిడెన్సిబజారు
హైదరాబాదు (దక్కన్)

దేశబంధు

ఇదియొక మాసపత్రిక ఇందు చదువరుల కానందము గూర్చు కథలును, నిజాం రాష్ట్రాంధ్ర దేశమునకు సంబంధించిన చరిత్రలు, కవిజీవితములు, అముద్రిత శాసనములు మొదలగు విషయములేకాక చక్కగా నొక్క సంవత్సరములో గీర్వాణ భాషయందు పాండిత్యమును సంపాదింపజేయు సరస్వతీ పాఠములును నున్నవని తెలుపు, సంవత్సర చందా రు ౩

దేశబంధు పత్రిక
[illegible]

వివిధ విషయములు

ఇంద్రా గారి హెచ్చరిక

శ్రీ స్వామి శ్రద్ధానందుని కుమారులగు ప్రొఫెసరు ఇంద్రాగారు హిందూస్థాన టైమ్సులో కొందరు ముస్లిముల వలన ఢిల్లీలో కలతలు కలుగుననియు, రాజపాలుని హత్యవలన సిక్కు ప్రజాభిప్రాయము కిది వచ్చుననియు, ప్రభుత్వమువారు రహస్యముగనున్న ఈ కుట్రదారుల సంఘమును కనిపెట్టి శిక్షించవలెను లేదా యుద్ధము, హిందూ ప్రజలు కుట్రదారుల కనుగొని ప్రభుత్వము వారికి పట్టి కొనవలెను చేయ వలయుననియు, కోరుచున్నారు

యూరోపు ఖండము వరదలు

ఇంగ్లండునందు నిరంతర వర్షముచే వరదల వచ్చియున్నవి స్కాట్లండులో గ్రామాలు సమీపమున ౧౦౦ ఇండ్లు నీరు నిలచినది ఈ గుహ మునిగి పోయినది ప్రజలు ఇండ్ల కప్పులపైన నున్నారు కొన్ని స్థలములు పూర్తిగా పాడైపోయినవి. వియన్నాలో కూడ వరదలు జరిగినవి ఇచట వ్యవసాయమునకును నౌకాయానమునకును, అపరిమితనష్టము కలిగినది

ఇండియా చీనా కరపత్రము

ఈ [illegible] గారే దీనిని రచించినారని రాజద్రోహము నేరముక్రింద విచారణ సప్తమునకు స్వాధికారి అధ్యక్షుండును ప్రకాశకులును, ముద్రాపకులును, జామీనుపైన విడుదల చేయబడిరి

రాజపాలు హత్యా అభియోగము

లాహోరు డిస్ట్రిక్టు మెజిస్ట్రేటు కోర్టునందు రంగీలా రసూలు రచయితలగు రాజపాలు గారిని చంప ప్రయత్నించిన ముసల్మానుడగు ఖుదాబక్షను విచారింపబడెను నిందితుడు నేరము ఒప్పుకొనలేదు. పోలీసువారి తరపున సాక్ష్యులు వచ్చి నేరము ఋజువుచేసిరి. అంత మెజిస్ట్రేటు సెక్షను ౩౦౭ క్రిందను వసవరించి నిందితునిపై నేర మారోపించుచు ఏడు సంవత్సరముల కఠిన శిక్ష [illegible] [illegible] ముగిసిన పిమ్మట నేరస్థుడు అయినప్పటికీ రూపాయలు [illegible] వ్యక్తిగత జామీను [illegible] సంవత్సరముల [illegible] [illegible] రాజపాలు మేయో ఆసుపత్రియందు చికిత్స నొందుచున్నారు సెప్టెంబరు [illegible] తేదీ ఖుదాబక్షు అచటకు పోయి కత్తిని బట్టుకొని [illegible] ఇపుడు నాచేత [illegible] నేను నిన్ను చంపవలెను అని నిశ్చయించుకొనెను [illegible] హిందువులు అక్టోబరు ౯ వ తేదీ రాజపాలు దినము జరుప వలయునని కోరుచున్నారు

చీనా పరిస్థితులు

చీనాయందు కమ్యూనిస్టులు బలపడుచున్నారు. నేషనలిస్టులు భయము చెందుచున్నారు. [illegible]

[illegible]

[illegible]

[illegible] సూర్య శాస్త్రి [illegible] అభిప్రాయము

[illegible] పాశ్చాత్య దేశముల ప్రయాణమొనర్చి వచ్చినవారు ఇటుల వ్రాయుచున్నారు. భారతీయ స్త్రీలు పాశ్చాత్య స్త్రీలకన్న సుగుణ సంపదగలవారు. కేవలము విద్య, భోగములు వీరందు విశాల దృష్టుల పాటవములు కలిగియుండవలెను. వీరు ఇతి గుణించి [illegible] తథ్యము భారత దేశ స్త్రీలను విమర్శించుచున్న వారు తమ దేశ స్త్రీల బాగుపరచుటకై ప్రయత్నించుట శ్రేయస్కరము.

వంగదేశీ ఈతగాడు

అస్ని కుమారు శీలు అను ౧౦ సంవత్సరముల వయస్సుగలవాడు ౧౮ గంటలు ఒక తటాకమున నీదినాడు. ఇతడు ఇంగ్లీషు ఛానలు నీదుటకు ద్యమించ దలచినాడు.

భారత నాయకుల కాహ్వానము

అలీ సోదరులకును, అబ్దుల్ కలాం ఆజాదు, హాజీ మొహమ్మదు హకీం అజ్మలుఖాను, సుభాషచంద్రబోసు ప్రొఫెసరు రాధాకృష్ణను గార్లకును, సోవియటు ప్రభుత్వమువారు ౧౦వ వర్ధంతియందు పాల్గొనుటకై ఆహ్వానము పంపియున్నారు ఖర్చులు సోవియటు ప్రభుత్వమే భరించునట.

శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవము

బొంబాయినందు జటేవాల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ జరిగినది దీనిని జగద్గురువు శ్రీ ప్రతివాది భయంకరం అనంతాచార్యులుగారు కట్టించిరి ఇది బొంబాయిలో పవనవాడీయందున్నది ఈ దేవాలయ సమీపమున నున్న భోగపు స్త్రీల గృహములను, కల్లు దుకాణములను, పోలీసు వారును, మున్సిపాలిటీవారు తొలగించి స్వామివారి కృతజ్ఞతకు పాత్రులయిరి ఇపుడు బ్రహ్మోత్సవము జరుగుచున్నది ప్రతి దినము శ్రీ ఆచార్యులుగారు ౪ గంటల నుండి ౬ వరకు మతోపన్యాసము చేయుచున్నారు సంస్కృత పండితులు భారత దేశముయొక్క అన్ని ప్రాంతములనుండి రాగలరని తెలియుచున్నది

అఫ్ఘనిస్థానము అమీరు

వీరు యూరోపుఖండము నందలి ముఖ్యపట్టణములు వీక్షింపనున్నారు డిసెంబరు నెలలో వీరు ప్రయాణము సలుపుదురని తెలియుచున్నది

నౌకాదళ పాఠశాల

మలబారు దేశీయులు భారత ప్రభుత్వము వారికి తాము నౌకానిపుణుల సంతతివారమనియు కావున నౌకాదళ పాఠశాలలయందు హక్కు గలదనియు తెలిపినట్లు మద్రాసు మెయిలు పత్రికకు తెలియ వచ్చినది.

మహాత్మా గాంధీగారు

వీరు కొచ్చిన్ రాష్ట్రము దర్శించినపుడు మహారాజా గారి అతిథులుగ నుందురని తెలియుచున్నది.

భూపాలు బేగం విశ్రామము

ఇటీవల బేగం సాహెబా [illegible] [illegible]

[illegible]

[illegible] విశ్వేశ్వరయ్య [illegible]

బోసు గారి విచారము

సర్ జగదీశ చంద్రబోసుగారు ప్రస్తుతము భారత దేశమునందలి విషమ పరిస్థితులకు కారణము ఆర్థికమనియు, సర్వ సంపదలతో నున్న భారత దేశము ఇట్టి స్థితియందుండుట చాల విచారణీయమని వ్రాసిరి

తల్లి కుమారుని చంపి వండుట

చిట్టగాంగు జిల్లానందు ఒక ముసల్మాను వంటచేయుటకై మాంసము తెచ్చి భార్యకొసగి తాను కార్యముపైన వెడలిపోయెను మాంసము కుక్క తిని పోవుటచే ఆ స్త్రీకి యేమి చేయుటకు దోచక తనకుమారుని చంపి అతని మాంసమును వంటచేసెను. యజమాని భోజనము చేయుచు విషయము కనుగొనెను. పోలీసువారు భార్యా భర్తలను అరెస్టు చేసిరి

బీర్లా గారి నిరుత్సాహము

ఘనశ్యామదాసు బీర్లాగారు ఇటీవల లండను నగరమునుండి తిరిగి వచ్చిరి భారత దేశమునకు స్వరాజ్య మొసంగుటకు ఇంగ్లీషు మిత్రులు సహాయపడ జాలరనియు, లేబరు ప్రభుత్వమువారే మహాత్మాగాంధీగారని చెలసాల కంపిన విషయము జ్ఞప్తియందుంచుకొనవలయుననియు, కనుక స్వయం సహాయముపై నాధారపడి యుండవలయుననియు సూచించుచున్నారు

సిలోను సంస్కరణము

సిలోను జాతీయ సభవారు సంస్కరణముల విధానము కమిషను యెదుట ప్రవేశపెట్టుటకై తయారుచేసిరి ఇందు ప్రస్తుత లోపములు సూచించు భావి అభివృద్ధి సూచింపబడినది ఎక్సిక్యూటివ్ శాసన సభాధీనము పరచవలయుననియు, శాసన సభయందు ౧౦౦ మంది సభ్యులుండవలయుననియు, రెండవ శాసన సభ తొలగించవలయుననియు సూచింపబడినది

ఆంగ్లో ఇండియనులు

కలకత్తానందు కర్నలు గిడ్నీగారు యుపన్యసించుచు ఆంగ్లో ఇండియనులు భారత దేశమునకు చెందినవారనియు, కనుక భారతీయ దృష్టిగలిగి యుండవలయుననియు. హితవు గఱపిరి

గుజరాత్తు వరదల సహాయనిధి

౨౧–౯–౨౭ వ తేదీవరకు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు చేరిన మొత్తము

రు. ౯౪,౮౫౯–౧౦–౯

సెప్టెంబరు ౧౯, ౨౦ తేదీలను నవజీవన కార్యాలయమునకు వచ్చిన మొత్తము

రు. ౬,౧౦౦


మొత్తము . రు. ౧,౦౦,౯౫౯–౧౦–౯

నవజీవన కార్యాలయమునకు ఇదివరలో వచ్చిన మొత్తము [illegible]

(యంగు ఇండియా)

మహాత్మనవమి యగుటచే బుధవారము పత్రిక వెలువడదు.

గో. ప. సం.



లోకోత్తర పురుషుడు

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం||
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.

(శ్రీమద్భగవద్గీత)

ఎవ్వని నామము దిగంత విశ్రాంతమై సమస్త మానవులచే సంకీర్తన చేయబడుచున్నదో, ఎవ్వడహింసా ధర్మాచరణమున నపర బుద్ధావతార మన జెల్లునో, ఎట్టి విషమ పరిస్థితులందైన నెవ్వడు సత్యమును విడనాడడో, ఎవ్వడు "లోక సంగ్రహార్థమై" లోక సముద్ధరణము కొఱకై యనంత కష్టముల ననుభవించుచున్నాడో అట్టి గాంధీ మహాత్ముని జన్మదినమగు అక్టోబరు ౨ వ తేదిని (ఆదివారము) భారతీయులకెల్లరకు పుణ్యదినమై యున్నది.

మహాత్మాగాంధీ గారి జీవితచారిత్రము నించుకంతైనను నెఱుగని వారు హిందూస్థానమందరుదు. అయినను నిందతి సూక్ష్మముగా రెండు మాటలు వారి విషయమై వ్రాయుదును.

మోహనదాసు కరంచంద్ గాంధీ ౧౮౬౯ వ సం||రము అక్టోబరు ౨ వ తేదీ నాడు జన్మించిరి. వీరు గుజరాతు దేశస్థులు. బనియా (కోమటి) జాతికి జేరిన వారు. వీరి తల్లిదండ్రులు ధనికులు. ఇతడు విద్యాభ్యాసము ముగిసిన పిమ్మట ౧౮౮౮ వ సం||రములో ఇంగ్లాండునకు బారిష్టరు చదువుటకై వెడలెను. అచ్చటినుండి కొన్ని సంవత్సరములకు మాతృదేశమునకు వచ్చి వకాలతు ప్రారంభించెను. కాని ౧౮౯౩ వ సం||రములో వీరు దక్షిణ ఆఫ్రికా భారతీయుల కష్టములు బాపుటకై యా దేశమున కేగిరి. అప్పటి యా కాలమందింగ్లీషు వారు జాల స్వార్థపరులై హిందువులను గష్టపెట్ట దొడగిరి. గాంధీ తన దేశీయులకు నాయకుడై యచ్చట సత్యాగ్రహమును ప్రారంభించెను. ఈ సందర్భములలో వారచ్చట జైలులో వేయబడిరి. ఇచ్చట వీరు చాల హింసింపబడిరి. యవమానింపబడిరి. కాని యెన్ని కష్టములున్నను వినయుద్యమమును వదలక పట్టుదలతో నడపెను. తుదకు ౧౯౧౪ వ సం||రములో వీరు కోరిన సౌకర్యముల హిందువులకు గలుగునట్లు చేసిరి. ౧౯౧౫ వ సం||రము నుండి గాంధీగారి సేవ హిందూస్థానమునందే జరుగుచున్నది. ౧౯౧౪ లో యూరోపు మహా సంగ్రామము ప్రారంభమయ్యెను. గాంధీగారు బ్రిటిషు యజమానులకు చాల సహాయము చేసిరి. కాని సామ్రాజ్యాధిపత్యము గల ప్రభుత్వము యుద్ధము ముగిసిన వెంటనే పంజాబులో మన సోదరులపై ఘోరదురంతముల గావించెను. పశువుల వధ్యశాలలందువలె జనులను తుపాకులచే కాల్చిరి. పాపమా డైయరు (ఇప్పుడే లోకమందుండినను వారి యాత్మకు శాంతియెబ్బటైనను గలుగుగాక) మందుగుండు ౧౬౦౦ మోట్లు కాల్పబడక మున్నె అయిపోయెగదా యని దుఃఖించెను. జాన్సన్‌గారి మేధస్సులో తరంగములు లేచెను (Brain waves) స్త్రీలు అవమానితలైరి. భారతీయులు పొట్టలపై పాముల రీతి ప్రాకింపబడిరి. తక్కిన హిందూస్థానమీ సంగతులు జరిగిన ఆరు నెలలకు కథలన్నియు వినగల్గెను. ఒకరికి కన్యాకుమారి పర్యంతము హిందూస్థానమందు ప్రచండకోప ఝంఝూమారుతము చెలరేగెను. దానిపై గాంధీ స్వారిచేయ మొదలిడెను. "సహాయనిరాకరణోద్యమమును" ప్రారంభించెను. "ఈ ప్రభుత్వము దుష్టమైనది, అన్యాయమైనది నీతి బాహ్యమైనది. (Wicked inmoral and unjust) అని మద్రాసు సముద్ర లహరీధ్వనులతో బాటు "బీచి" లో గర్జించెను. వారు బ్రిటిషు ప్రభుత్వముపై వ్రాసిన, యుపన్యసించిన, యభిప్రాయమిచ్చిన భావములింకెవ్వరైనను చెప్పియుండిన నెన్ని నూరులో జైలుకు పోయియుందురు. కాని "శివుడాడంగని యాడవే మఱి భూతభేతాళముల్" అనినట్లు యతిసాధారణుడును గూడ గవర్నమెంటుపై తేజమీనాడ మొదలిడెను. అప్పుడు వైస్రాయిగా వచ్చిన రీడింగు ప్రభువు గాంధీ గారి నోటినుడ కేమి చేయునది లేక (I am puzzled and perplexed) "నేను దిగ్భ్రమ చెందితిని" అని తెల్లబోయిరి. దేశమందప్పటికే జైళ్లు నిండియుండెను. ౩౦ వేల రాజకీయ ఖైదీలు లెక్కింపబడిరి. కాని దౌర్జన్య సైతానుయుద్యమములో ప్రవేశించెను. సర్కారు పోలీసువారు జనులచే చంపబడిరి. గాంధీగారు వెంటనే తమ వారుణాస్త్రము నుపసంహరించుకొనిరి. గవర్నమెంటున కూపిరాడ జొచ్చెను. ఒకరి వెంట నొకరిని గాంధీ సహాయులైన నాయకులను జైళ్లలో నూకెను. ఆ సమయముననే శ్రీ యువరాజుగారి రాక. మకుటహీనుడగు ప్రజాహృదయ చక్రవర్తియగు గాంధీగారి యాజ్ఞ రాజకీయాజ్ఞలను రద్దు చేసెను. మహానగరములలో వీధులు జనసంచార రహితములయ్యెను. శ్రీ యువరాజు గారు వెళ్లిరి. కాని ప్రభుత్వము మనస్సులో క్రోధము కుత్తుకబంటిగా నుండెను. సమయము వేచివేచి ౧౯౨౨ వ సం||రము మార్చి ౧౦ వ తేదీనాడు గాంధీగారిని నిర్బంధించిరి. విచారణ జరిగెను. "నేను మీ చట్టము ప్రకారము దోషిని నన్నిపుడు వదలిన మరల ప్రభుత్వ ప్రతికూలముగానే కృషిచేయుదును" అని గాంధీగారు కోర్టులో సెలవిచ్చిరి. మార్చి ౧౮ వ తేదీనాడు వీరికి ౬ సంవత్సరముల కారాగృహ శిక్షయిచ్చిరి. ఆ నాడు దేశమంతయు వ్యసననిమగ్నమయ్యెను. గాంధీయాజ్ఞాప్రకారమే దేశమందు "దివ్య"మైన శాంతికలిగియుండెను.

గాంధీగారు జైలునకు బోయిన నాటినుండి వారి యుద్యమము మారిపోయెను. గాంధీగారు రెండు సంవత్సరములు జేలులో నుండువరకే వారికి కడుపులో నపాయకరమగు జాడ్యము సంభవించెను. వీరప్పుడే జైలు విముక్తులైరి. వ్యాధికి చికిత్స చేయబడెను. కాని ఆరోగ్యము చాల తప్పిపోయెను. నానాటికి యుద్యమము క్షీణించెను. దీనికి ముఖ్య కారణము రాజకీయములందును, మతము లందును, ఐకమత్య రాహిత్యము. సోదరులుగా నికయుగాంతమువరకు జీవింపవలసిన హిందూ మునల్మానులలో నెన్నడు లేని వైమనస్యములు ప్రబలెను. గాంధీగారీ తగవులను జూచి ౨౧ దివసము లుపవాస వ్రతమును స్వీకరించిరి. పరులకొఱకై తమ ప్రాణమును ధారపోయు నట్టి వ్యక్తులకు స్వార్థత్యాగ శిఖామణు లెందఱు ప్రపంచమందు కలరో లెక్కింపుడు

కాని వారి కష్టములు ప్రయత్నములు నిష్ఫలము లయ్యెను. తుదకు శ్రద్ధానందుడు

[illegible] పరిశ్రమములను బట్టియున్నను. వేలకొలది యూరోపియనులు ఆంగ్లేయులు [illegible] కలహములందు జచ్చిరి. ఇతరులను జంపుచు న్నారు. కాని యెంతమాత్రము విజయములు పొందినను, మహాత్మా గాంధీగారు యథా ప్రకారము హిందూ దేశమునకే నిర్వాహకులై యున్నారు. వారి నీ దేశమందే కాక ఖండాంతరములందును జనులు ప్రేమించుచున్నారు. అమెరికానుండి, యూరోపునుండి ప్రత్యేకముగా వీరిని గురించి వ్రాయుటకు పత్రికా ప్రతినిధులు వచ్చిరి. అమెరికా, జర్మనీ, చీనా, పోలెండు మున్నగు దేశములనుండి వీరి కాహ్వానములు వచ్చెను. ఇంగ్లీస్థానము నుండి యొక కన్యక వచ్చి వీరి సబర్మతీ యాశ్రమమందు చేరి వీరి శిష్యురాలై యున్నది.

ఇట్టి యీ మహాత్ముని గుణములు వర్ణనాతీతములు. వీరు ప్రచండ శక్తి కలవారు. ధైర్యాఢ్యులు. సత్యవాక్పరిపాలకులు "కరుణా దారుణం హంతి" యను భారత వాక్యరీత్యా వీరి కరుణాగ్ని దారుణ వృత్తుల భస్మము చేయుచున్నది. వీరి జీవితము పవిత్రమైనది. వీరు యాదర్శ పురుషులు. హైన్సు హోమ్సు అను అమెరికా బిషప్పుగారు వీరిని గురించి యిట్లు సెలవిచ్చిరి. "నేను రోలండును తలచికొని నప్పుడు నాకు టాల్స్టాయి జ్ఞాపకము వచ్చును. నేను లెనినును తలచికొని నప్పుడు నాకు నెపోలియను జ్ఞాపకము వచ్చును. అయితే నేను గాంధీని తలచికొనినప్పుడు నాకు యేసుక్రీస్తు జ్ఞాపకము వచ్చును" అనునదే గాంధీని పొగడిన అభిమానము చేత నందురు. కాని హోమ్సుగారే వీరిని లోకోత్తర పురుషుడు (Greatest living man) అని ప్రశంసించిరి ఈ వింశతి శతాబ్దమందు ధర్మయుద్ధమును తాను చేయుటే కాక యితరులచే కూడ చేయించుట గాంధీగారి కొక్కరికే సాధ్యమయినది. ఇట్టి చర్యలు చేయుట భారతీయ జాతి కొక్కదానికే చెల్లినది. ప్రకృతము హిందూస్థాన ప్రజా మనోగగనమందావరించుకొనిన తమః పటలి యింతలో తొలగుగాక. మహాత్మా గాంధీ బోధలు యథాపూర్వముగా భారతీయులు వినుదురు గాక. మహాత్మాగారు సంపూర్ణారోగ్యమును [illegible] [illegible]

[illegible]

STOP PRESS

గణేశవృత్తు దసరా సమావేశము

ఆంధ్రజన సంఘము శ్రీకృష్ణ దేవరాయల [illegible] [illegible] వారి పేరుమీద నలయు మందిర మందు ఆంధ్రుల సమావేశము దసరా రోజున జరుగునని పూర్వము ప్రకటింప బడినది. హైదరాబాదు హిందువుల పక్షమున వివేకవర్ధని నాటకశాలలో గొప్ప దసరా సమావేశము జరుగుటచేత మరొక సమావేశము జరుపుట అనవసరమని దలచి యాంధ్రుల సమావేశము మానివేయ బడినది. పాఠకులు గ్రహింతురు గాక!

స్థానిక వృత్తాంతములు

అప్పల నరసింహ దేవుగారు

మ. రా రా రాజమహేంద్రవరము కాపురస్థులగు కోలా అప్పల నరసింహ దేవుగారు మీరు ఆయుర్వేద వైద్యులు మీరు క్షయరోగములకును, అతిమూత్ర వ్యాధులకును సంజీవివంటి యౌషధము నొసంగగలరని మాకు తెలియవచ్చినది. పాశ్చాత్య వైద్యులు వదలి పెట్టిన రోగుల రోగముల బాగుపరచిరని ప్రతీతి గలదు. బీదసాదల కుచితముగా నౌషధము నిచ్చెదరు. ఈ అతిన వ్యాధులనుండి విముక్తి గాంచుటకై వారితో లోకులు లాభము పొందెదరు గాక! వారి పేరు, రాజమహేంద్రవర మని వ్రాసిన చాలును.

మరణశిక్ష

హంతకుడగు దావూదు షరీఫను నిజాము నవ్యాయస్థానమున జీవితాంతము వరకు చెరసాల యందుంచు టన్నట్లు శిక్షవిధించి హైకోర్టు కంపబడెను. హైకోర్టువలన మరణశిక్ష విధింప బడినది.

వేతనములు

అబాను నెల వేతనములు దసరా, యూజహాం షరీఫు పండుగ వలన ౨౦వ తేదినుండే నొసంగబడును.

నగరనిర్మాణ శాఖ

శ్రీ శేషాద్రి భువనాని ఇంజనీయరుగారి స్థానమున వరంగల్లు సూపరింటెండింగ్ ఇంజనీయరుగు మెహదీ ఫాజల్ సా॥ సన ౧౩౩౭ ప్రారంభమునుండి నియమింప బడిరి.

బహిరంగ సభ

రేపు సాయంత్రము ౬ గంటలకు వివేకవర్ధని నాటకశాలయందు మహాత్మా గాంధీగారి జన్మోత్సవ సందర్భమున బహిరంగసభ జరుగును. అందరు విచ్చేయ ప్రార్థితులు.

శ్రీనివాసరావు శర్మ బి ఏ ప్లీడరు,
కార్యదర్శి
హైద్రాబాదు సోషియల్ రిఫార్మ్సు,
అసోసియేషను

ప్లేగు

[illegible] [illegible] [illegible]

[illegible]

కేసరి — [illegible]

ఆంధ్రసోదరీ సమాజము, హైద్రాబాదు

దసరా సమావేశము

ఆశ్వయుజ శు॥ 11 శుక్రవారము 7—10—1927 మధ్యాహ్నము 1 గంటకు శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయమునందు దసరా సమావేశము జరుగును. దేశభక్త వామన నాయకు గారి సతీమణియగు శ్రీమతి ముక్తాబాయి గారు సభాధ్యక్షత వహించెదరు. అందరు సకాలమునకు దయచేయ ప్రార్థితులు.

ఇట్లు విధేయురాలు
పండిత వీరరాఘవమ్మ
కార్యదర్శిని.

అభినివేశముల స్కీము

ఘనత వహించిన శ్రీనిజాం ప్రభుత్వముగారు ప్రభుత్వసభను అభినివేశముల కొరకివ్వబడిన భూముల పెట్టు క్రమపద్ధతిపై నుంచబడలేదని నిర్ధారించుచు తమ ఆఖరి ప్రాయమును తెలుపుటకై ఫర్మాను జారీచేసిరి. ఇట్లి యూరపు, టోంకు రాష్ట్రమునందున్న అవలంబించిన పద్ధతి ఇచ్చట ప్రవేశపెట్ట బడునట మహాలక్ష్మీ విధానము కూడ ఆలోచనయందున్నదని క్రీసెంట్ పత్రిక వలన తెలియుచున్నది.

పిక్తాలుగారు

చదరుఘాట హైస్కూలు ప్రిన్సిపాలు అగు మార్మడ్యూకు పిక్తాలుగారు బుధవారము సాయంత్రము ఇంగ్లండునుండి వచ్చిరి. బేగంపేట స్టేషనునందు నవాబు మసూదుజంగు బహద్దరు, నవాబు హైదరు నవాజుజంగు బహద్దరు మొదలగు ప్రముఖులు కలిసికొనిరి నాంపల్లి స్టేషనునందు ఉపాధ్యాయులును, బాలకబాలికలును స్వాగత మొసగిరి. అనేక పుష్పహారాలం కృతులు చేయబడిరి. గురువారము మధ్యాహ్నము హైస్కూలుకు విచ్చేసి తమ కార్యభారము గైకొనిరి. అక్టోబరు పాఠశాల ఆరంభము గాక పూర్వము విద్య శాఖలో [illegible] ఉపన్యాసము నొసంగిరి సాయంత్రము ఉపహారవిందు జరిగినది.

బ్లూబెల్సు సంఘము

నూతన వత్సర ఎన్నికలు

నిన్నటి దినము సాయంకాలము ౪—౩౦ గంటలకు పై సంఘపు ఎన్నికల సమావేశము జరిగెను. ఇంతమంచిగా సభ్యులందరును సభకు విచ్చేసి ఈ క్రింది ఉద్యోగ వర్గము నెన్నుకొనిరి.

యం. రామారావుగారు
కార్యదర్శి
సి. బలరామ నాయుడుగారు,
కోశాధ్యక్షుడు
కార్యనిర్వాహక వర్గసభ్యులు
ఎమ్. మాధవరెడ్డిగారు,
డి. రామకృష్ణారావుగారు,
క. సత్యనారాయణ నాయుడుగారు.

కోతులకు విద్యనేర్పుట

యేల్ యూనివర్సిటీలో మనుష్యులతో పాటు కోతులకు కూడ విద్యాభ్యాసము జేయు యేర్పాటుల గావించి యున్నారు. అచట నాలుగు చింపాంజీ కోతులు గలవు. వీటికి ప్రత్యేకముగా నచట విద్య నేర్పు యేర్పాటులు జేసియున్నారు.

హిందూమత స్వీకారము

గోరక్పూరను పట్టణములో హిందూసభ వారున్ను శుద్ధి సభవారును గత ఈనెల మొదటి వారమున ౨౦౦ మహమ్మదీయ కుటుంబములను హిందూ మతములో కలిపి శుద్ధి స్వీకార మొనరించిరి.

బహిరంగ లేఖ

శ్రీ బాల సరస్వతి ఆంధ్రభాషా నిలయపు గౌరవ కార్యదర్శి గారికి

ఆర్యా! వందనములు

మన గ్రంథాలయోద్యమము నిజాం రాష్ట్రాంధ్ర యువకులలో జాతీయ భావము కలుగజేసి కార్యదీక్షా పరాయణులుగా జేసిన విషయము లోకవిదితము. ఈ యుద్యమము నలుదిశల వ్యాపించినను కేంద్రస్థానమనదగు మన నిలయమునం దొకింత యశ్రద్ధ కలుగుట శోచనీయము. ప్రస్తుతపు కార్యనిర్వాహక వర్గము వారిపై కొందరతి యూహించుకొని పూర్వపు వారికన్న గ్రంథాలయమునకు, సభ్యులకు విజ్ఞానోదయము కలిగించెదరని నమ్మియుంటిమి. అనుభవముపై యవియన్నియు యరణ్య రోదనముగా పరిణమిల్లినవి. మీవర్గము వారు భవన మలంకరించుటలో కాల యాపన మొనరించిరి గాని సభ్యులకు లాభము కలుగ జేయలేదు. నిలయ మందిరమునందు విద్యుద్దీపములు, క్రొత్త ఫర్నిచరు మొదలగువాని యమర్చి యంధకారము తొలగించిరి. పూర్వము నిలయమును విద్యుద్దీపములు లేనందున యావరించిన యంధకారము యిప్పుడు సభ్యుల నావరించినది. గ్రంథాలయమున పత్రికలు చక్కగా వచ్చుచున్నవా లేదాయని విచారించువారొకరైనను లేరు. బల్లలపై (Current) పత్రిక లేవో కొంచెము మూడు తప్ప మరేమి యుండవు.

గ్రంథాలయమునకు వచ్చు కొన్ని పత్రికలు కొందరు గ్రంథాలయమునకు దీసికొని రాకయే తమ గృహములందు వాడుచున్నారు. ఇది న్యాయమేనా? ౫ సం॥ ల పూర్వము తెప్పించిన గ్రంథములే గాని ఈలోగా యెన్నియో గ్రంథములు ప్రచురింపబడినను తెప్పించలేదు. అదిగాక గ్రంథపాలకుని యే గ్రంథ మడిగినను లేదను వాక్యము బలుకుచుందురు. గ్రంథాలయమును యిష్టము వచ్చినవారు (సభ్యేతరులు) యనేక కాలములందు చెరచు చుందురు. ఇంతయు రాజకముగా నుండిన సంస్థ బాగుపడు టెట్లు? కార్యనిర్వాహకులలో ముగ్గురు నలుగురు స్థలాంతరములందు నివసించు చున్నారు. వారి స్థానమున తిరిగి మరొకరెన్నుకోబడిరా? వారి పేర్లేల ప్రకటింపలేదు.

శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వర రావు పంతులుగారు గ్రంథాలయమునకు కొన్ని గ్రంథములు దయచేసిరి. అవియేవో సభ్యులకు తెలిపితిరా? గ్రంథాలయము వారి కోరికపై శ్రీ మైలవరపు నాటక సమాజమువారును, శ్రీ పి. యస్. శర్మగారును ప్రదర్శనములను యిచ్చిన పైకము విరాళములుగా గ్రంథాలయమునకు యిచ్చి యుండిరి. వాని వివరము లేల ప్రచురింపలేదు? గ్రంథాలయపు వెనుక భాగములో యెవరో కాపురము చేయుచున్నారు? ఉన్నస్థలమే గ్రంథాలయమునకు సరిపోకుండ యితరులకు మీరు గాని కార్యనిర్వాహక వర్గమువారికి గాని యిచ్చుట కేలాటి హక్కు గలదు? అనుగ్రహించి పై సంశయములకు జవాబొసంగ ప్రార్థించు చున్నాను.

పై విషయములు గ్రంథాల యాధ్యక్షులతో విచారించ వారికి తెలియు నటుల విశదమైనది. ఈ రహస్యమునకు కారణమేమి?

ఇట్లు

హైద్రాబాదు ౩౦. ౯. ౨౭

నిలయపు సభ్యుడు.

యూనానీ శరీరారోగ్యసంజీవి.

డా॥ యం అజీజుద్దీన్ సాహెబ్ వారి వల్ల కనిపెట్టబడినది.

సర్వకాలముల యందును కాలనిమర్యాద లేకుండ ఉపయోగించ దగిన లేహ్యము.

ఇది రక్తమును శుద్ధిపరచును. క్రొత్త రక్తమును పుట్టించి మనోల్లాసము గలిగించును. దారుణమైన ఆకలి పుట్టించి కాయశుద్ధి చేయును. అజీర్ణ పైత్య రోగములను, సర్వ మేహములను, సెగ, సవాయి మర్దనములు, రసపట్టు, వీర్యనష్టమువలన కలుగు సర్వ వ్యాధులను, క్షయ శ్వాస, శ్లేష్మ, రోగములను, పది విధముల మూలశంక రోగములను నశింపజేయును. సులాసాగా కాలవిరేచనము చేయించును. స్త్రీల శ్వేత రక్తకుసుమ ప్రదర రోగములకును, సర్వబహిష్టు రుగ్మతులకు అద్భుతముగా పనిచేయును. ఇది మెదడును వనుపరించి యందలి సర్వ వ్యాధులను నివారణజేసి, జ్ఞాపకశక్తి, నేత్రరోగములున్న బాగుచేయును. యీ లేహ్యము వనమూలికలతో తయారు చేయబడినది. అందులో రస విష గంధకాదులు లేవు. ఉన్నట్లు రుజువు పరచినయెడల రు 500 బహుమతి యివ్వబడును. ధనికులకు పేదలకు అందర కుపయోగపడునటుల తక్కువ ధరకు యిచ్చుచున్నాము. ఈ లేహ్యము సేవించిన ప్రతివారును దీని గుణములు తెలిసికొనిన పిమ్మట 24 తులముల లేహ్యము 24 తులముల బంగారము ఖరీదు చేయగలదని దృఢముగా నమ్మగలరు. ఈ లేహ్యము ప్రతిబడిపిల్లలకు మిక్కిలి అనుకూలమైనదని దృఢముగా నమ్మవలయును. 24 తులముల లేహ్యము వెల ఖర్చులసహా రు 2-8. మూడు రోజులకు సరిపడునట్టు లేహ్యమును రు 0-8-0లు ముందుగా పంపవలెను. యేవ్యాధికైనను రోగియొక్క జబ్బు లక్షణములు తెలిపినయడల రు 5-0-0లు మించకుండ తగిన ఔషధము పంపబడును.

ఈ ఔషధాలయములోని ఔషధములు అమ్ముటకై ఏజెంట్లు కావలెను. కమీషను మీదగాని జీతము మీదగాని యేర్పాటు చేయబడును. కోరువారు ౦-౧- స్టాంపు పంపిన యడల రూల్సు, ప్రాస్పెక్టసు పంపబడును.

యస్. సులేమాన్ బేగ్ ప్రొప్రయిటరు

యూనానీ ఆయుర్వేద వైద్యశాల పిఠాపురము

ఈస్టు, గోదావరి.

నిజాం రాష్ట్రపు ఏజెంటు:—

ఎం. ఎల్. శర్మ

C/o ( ) అబ్దుల్లా [illegible]

హైద్రాబాదు దక్కన్

రజతోత్సవ సంచిక

రజతోత్సవ సంచిక రెండవ సంపుట ప్రకటన యాలస్యమైనందులకు మేము చింతిల్లుచున్నాము. ఈ యాలస్యమునకనేక కారణములు గలవు. ఉత్సవ సందర్భమున మాటాడిన యుపన్యాసకుల వ్యాసములు చేరుటకు చాల యాలస్యమైనది. ఇప్పుడు విషయమంతయు సిద్ధమైనది. గోలకొండ ముద్రాక్షరశాలలో రెండవ సంచిక ముద్రితమగుచున్నది. ఇప్పటికి నాల్గు ఫారములు ముద్రితమైనవి. సంచిక యందు వేయవలసిన పటముల దిమ్మెలు కూడ తయారు చేయించి కలకత్తానుంచి తెప్పించినాము. హైద్రాబాదులో ముద్రణా సౌకర్యములు చక్కగా లేనందునను, ఉన్నవానిలో చక్కగ చేయగల గోలకొండ ప్రెస్ కార్యభారము కలది యగుటచేతను, సంచిక ముద్రణము నెమ్మదిగ జరుగుచున్నది. మేమును సాధ్యమైనంత త్వరలోనే ప్రకటింప ప్రయత్నించు చున్నాము. మొదటి సంచికవలెనే సర్వాంగ సుందరముగ నీ రెండవ సంచిక అచిర కాలములోనే ప్రకటింప బడగలదు. ఆలస్యము వలన సంశయించుచున్న మా సంచిక చందాదారులను, ఇతర మహాశయులను, క్షమార్హులమని మనవిచేయుచు వీలైనంత త్వరలో ప్రకటించి మామాటను చెల్లించుకొనెదమని విన్నవించుచున్నాము.

బూర్గుల రామకృష్ణారావు
కార్యదర్శి

రెడ్డి మహాశయులకు విజ్ఞప్తి

స్వకుల శ్రేయోభిలాషులారా!

భరత ఖండమున ప్రతిజాతి నివాసదేశ నామములతోడనే వ్యవహరింప బడుట యెల్లరకు విశదమే. అటులనే మన రెడ్డిజాతి నివాసదేశ నామములతో వ్యవహరింప బడినను మొత్తమున రెడ్డి జాతియంతయు నొకటియే యనుటకు సందియములేదు. రెడ్డి జాతిలో నాచార కర్మలయందు సమాన స్థితిగల పాకనాడు, మోటాడు, అను నిరుతెగల రెడ్డి వారికి భోజనము లుండియు సంబంధములేకుండుట కడు శోచనీయము. ఈ లోపమును దీర్చ మాతంగ్రెడ్డి గారును రాజా ఉమాపతిరావు మహా బలవంత బహద్దరు సంస్థాన్ దోమకొండగారును కొంత కృషిసలిపిరి. అందుకు గద్వాల వనపర్తి, రాజాగారు ఆత్మకూరు, పాపన్నపేట, నగరం, దావాపురం, దుబ్బాక, రాజా వ రాణీగారు మరియు, చించేడు, మానాజీపేట, కుమ్మరికుంట్ల, తాటికొండ, తిగుళ్ళ, రావలకోలు మామిడిమడ, గడ్డంపల్లి, బల్మూరు, పల్లెపాడు, నెల్కొండ, పరిగి, కందూరు, తూటికుర్తి, పదిర, కౌసలాబాద, శ్రీపురం, వెలుగొండ మొదలగు జమీందారులు వ దేశముఖులు మరియు, మోటాటి పాకనాటి పెద్దలు కాపులు వైవాహిక సంబంధ్యము సేయుట యుక్తమని సమ్మతించి మాతంగ్రెడ్డిగారు ప్రకటించిన "మోటాటి, పాకనాటి వారి పరస్పర బాంధవ్యము నంగీకరించిన వారల చేవ్రాలు" అను పత్రికయందు చేవ్రాలు చేసియుండిరి. మాతంగ్రెడ్డి గారు దివికేగిన పిమ్మట కారణాంతరముల చే నేనా కార్యమును ప్రయత్నింప నైతిని. పై నుదహరించిన కార్యము దేశకాల శాస్త్రానువిహిత మగుటచే రెడ్డి మహాజను లందరు ఆమోదింతురని నమ్మి ముఖ్యుల నా పనిని బూనుకొని యున్నాను. కావున యీ విషయములో దమ సదభిప్రాయముల దెలుపుట యేగాక తమ బంధు మిత్రాదుల యభిప్రాయము మెసగునట్టుల గావింప గోరుచున్నాను.

ఇట్లు

రాజా. రాజేశ్వరవర్మ బహద్దురు. సంస్థాన్ దోమకొండ

సులోచనములు

మన దేహమునకు మొదటి అలంకారమనదగిన ఈ కంటికి హానిప్రదమైన సామాదిరిగారి అత్యంత మేధి యున్నది రోగ నివారకమై దోష నివారకమై గాంచుట తప్పక రోగులకు విశదమే గదా.

అవి మీ ఆరోగ్యమునకెంత హేతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చూపుత్వరము సంరక్షించుచుండి అతిత్వరగ నలసి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగము లను నిర్మూలించు మందు యిద్ది! ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మా వద్ద వ్యజర్లతో దొరుకును.

హావల్ సులోచనములు కంపిని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు
"ఇలియాస్ కంపెనీ"

యొక్క హిందూదేశమునకు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్ని రకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.
ఏజంట్—గోకుల్దాసు మూల్జీ
౨౦౨౦ రాష్ట్రపతి స్ట్రీటు సికింద్రాబాదు (దక్కన్)
ప్రఖ్యాతి పొందినది. రిజిస్టరు చేయబడినది.

దక్కన్ రాయల్
సినిమా
రెసిడెన్సి బజారు

శనివారము 1 అక్టోబరు నుండి
శుక్రవారము 7 వరకు

"నలదమయంతి"
చూపబడును

విత్తనములు — మొలకలు

టమాటా

పలువిధములైన ఖీరవ్, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, నవకాయ, మొక్కజొన్న, నోలు కోల్, బెండకాయ, బటాని, టమాటా మొదలగు ఇతర కూరగాయ, పుష్ప విత్తనములు మరియు మొలక అమ్మబడును తోటలు వేయు విధములు తెలుపుదుము. వృక్షముల గూర్చి సలహానిత్తుము వెలలు తెలుపు పట్టిక ఉచితము
ఎం ఆర్. సీద్ధరామయ్య ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్ (లండన్)
తో టపని పాయ నిపుణుడు
పాయినీరు హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,
బొల్లారం ఆఫీసు సమీపము,
౧౩౦ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

విండిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ పీఠిక	,,	0-1-0
హారలాలు (చిత్రకథలు)	,,	1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం).

వెంటిక్రైను

కొత్తకైను, క్రాంఫారొక్లైక కన్న మేలైనది.

కడుపుఉబ్బుకేని, తిమ్మిరి వాయువులకును, పేగుల నొప్పులకును, కడుపుబ్బుటకును, అజీర్ణమునకును, దివ్యౌషధము 'కలరా బ్యాధిహార' మూపగనే యుపయోగించిన చాల మేలు చేయును దీనిని శిశువులకుకూడ నివ్వవచ్చును.

అన్ని షాపులను లభించును. మా ఏజంట్లవద్దను దొరకును

లేస్లిగే అరడ్కో
హైదరాబాదు.

హోలు మానుఫాక్చరర్సు —
జె. ఫాస్టు అండుకో
కెమిస్ట్సు, సికింద్రాబాదు.

కౌలు కబూలియ్యతులు

మావద్ద మాతన విధముగ సిద్ధముగల రూబ్యాంకీ. పెద్ద కాగితములపై ముద్రించిన కౌలు కబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి మాకు ప్రతులకు రు 3 మాదిరి ప్రతులుకోరువారు అణాతపాల బీటి పంపవలయును

గోల్కొండ ముద్రాక్షరశాల,
తూర్పుబజారు, హైదరాబాదు (దక్కన్)

వెలువడినది! వెలువడినది!!

ఆధునిక పాకశాస్త్రము

ఇది శరీరవిద్యాశాస్త్రముల ననుసరించి పెక్కు ప్రశస్త వైద్యుల అభిప్రాయములనొని వ్రాయబడినది మొదటిభాగములో శరీరనిర్మాణాదికములు, రెండవభాగములో వస్తువుల గుణములు, ఏయేవయసున ఏవస్తువు బలము నిచ్చునో వాని వివరములు, మూడవభాగములో పక్వాన్నములు, పానాదికముల వంటలు, కూరలు, మాంసాహారములు, కోడిగుడ్లు షర్బతులు, బిస్కట్లు హల్వాలు, వీర్యవృద్ధి శరీరబలమున కనుకూలమగు పాకములు. వేదముల హిందూ, మహమ్మదీయ, క్రైస్తవుల వంటలన్నియు నిందు చూపబడినవి ఉర్దూ ఇంగ్లీషు గ్రంధములనుండి పెక్కు విధానములు తెరుమా చేయబడినవి ఆంధ్రభాషయందు ఇదివరకిట్టి గ్రంధమువేను ప్రచురింపబడలేదు స్త్రీపురుషులకు బాలబాలికల కందరి కుపయుక్తము సులభశైలి. 800 ల పుటలు దళసరికాగితములు. క్యాలికో బైండు ప్రతి 3-4-0, అట్టబైండు 3-0-0.


విలాసము:—ఉస్మానియా ముద్రణాలయము,
నల్లగొండ (నిజాం)

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచమునందన్ని సంస్థలును డాజి బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టను నందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేప్టౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజి బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మన్నికైనవియును, తక్కువ వ్యయమునకే వనియు, నని చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica, at Bombay, India, at Capetown South Africa, and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౯ రి ౧౦—మోటర్ స్ట్రీటు. టెలిఫోను నం. ౭౨౨

౧౨౨, ౫౩, జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు (దక్కను.)

DODGE BROTHERS
COMMERCIAL CARS

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar [illegible]